జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 7 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 3



## గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు

◆ **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి దశ పోలింగ్ తో పాటు, రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు. మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు,

మిగతా 2 లో...



# పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు

- జనవరి మొదటి వారానికి 75 శాతం పిల్లలకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం చేరుకోవాలి
- టీచర్ ఫీడ్ బ్యాక్ మేరకు ప్రత్యేకంగా మేటిరియల్స్ సిద్ధం
- పిల్లలకు ఫోనెటిక్స్ తో పదాలు చదవడం నేర్పించాలి
- ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లు, పాఠశాల సిబ్బందితో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలుపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం మొదటి దశను విజయవంతంగా అమలు చేసిన ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు.రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఉపాధ్యాయులు అందించిన ఫీడ్ బ్యాక్ ప్రకారం కార్యచరణ సిద్ధం చేశామని అన్నారు.రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లల కోసం రెండు రకాల స్టడీ మెటీరియల్స్ సిద్దం చేశామని, వెనుక బడిన విద్యార్థులకు బేసిక్స్ మరింత బలోపేతం చేసేలా మెటీరియల్,మంచి ప్రగతి సాధించిన విద్యార్థులకు వైవిధ్యమైన పదాలతో కూడిన మెటీరియల్ తయారు చేశామని అన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రారంభించిన మొదటి వారం కేవలం 11 శాతం విద్యార్థులు మాత్రమే వ్యాఖ్యాలు చదివే సామర్థ్యంతో ఉన్నారని, గత బుధవారం ఆ సంఖ్య 36 శాతానికి చేరిందని కలెక్టర్ తెలిపారు.పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు.రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి మొదటి వారం వరకు 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పాఠశాలలో

మిగతా 2 లో...

## ఆకాశమే హద్దుగా ఎదగండి ఉన్నత శిఖరాలను అధిరోహించండి ...

◆ **జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని**




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక బాలికలు మంచి చదువులతో పాటు అన్య రంగాలలో రాణిస్తూ ఆకాశమే హద్దుగా ఎదిగి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని పిలుపునిచ్చారు.పైప్ బంద్ గర్ల్స్ కేటగిరిలో రాష్ట్రస్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ – వైరా కి చెందిన బాలికలు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా వారిని అభినందిస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు ఈ సందర్భంగా ప్రథమ బహుమతి సాధించిన బాలికల టీమును మరియు వారికి సారథ్యం వహించిన ఆయా ఒకేషనల్ టీచర్స్ మరియు వైరా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని మరియు సెక్టోరల్ అధికారుల బృందం పెసర ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ, రూబీ, ప్రవీణ్ కుమార్ లు అభినందించారు.ఈ గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులు డిసెంబర్ 11,12 తేదీలలో సౌత్ జోన్ స్థాయిలో జరిగే పోటీలకు హాజరవబోతున్నారు.

## పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకం

### పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ హెడ్ కోటర్స్ లో శనివారం ఘనంగా నిర్వహించారు.పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి హోంగార్డులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ చూపిన హోంగార్డులకు ప్రశంస పత్రాలు అందజేశారు.సాధారణ విధులు మొదలు వరదలు వంటి క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు.హోంగార్డుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఎస్బి ఏసీపీ మహేష్, సిఐ రాజిరెడ్డి, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ సురేష్, కామరాజు, సాంబాశివారావు, నాగుల్ మీరా, హోంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు

(మొదటి పేజీ తరువాయి...)

ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని కలెక్టర్ తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## వార్ వన్ సైడ్ అంటున్న కొటేరు నర్సిరెడ్డి

- **చిమ్మపూడి గ్రామంలో విస్తృత ఇంటింటి ప్రచారంలో దూసుకెళ్తున్న నర్సిరెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఖమ్మం నియోజకవర్గం పరిధిలో రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ ఐ అభ్యర్థి కోటేరు నర్సిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గ్రామంలో కార్యకర్తలు నాయకులు కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి దొరల నిరంకుశ పరిపాలన కొనసాగిందని అన్నారు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పరిపాలన వచ్చిందని అదేవిధంగా చిమ్మపూడి గ్రామంలో నన్ను గెలిపించి ప్రజా పరిపాలన కొనసాగించాలని కోరారు.ఇంటికి,ఇంటికి తిరుగుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ, ఫ్రీ బస్, ఇందిరమ్మ ఇళ్ళ,రైతు భరోసా, పంట బోనస్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు. నర్సిరెడ్డి తో పాటు కుటుంబ సభ్యులకు కూడా ఇంటింటా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పరిపాలన పెట్టిన పథకాల గురించి కొటేరు నర్సిరెడ్డి ని గెలిపిస్తే చేసే కార్యక్రమాల గురించి వివరిస్తూ ప్రజలకి చైతన్య పరుస్తూ ముందుకు వెళ్తున్నారు.ఈ కార్యక్రమంలో లచ్చిరెడ్డి కరుణాకర్ రెడ్డి వెంకన్న వీరయ్య కాంగ్రెస్ మండల నాయకులు యువజన నాయకులు బంధువులు స్నేహితులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** మండలం పరిధిలో వెంకటాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చేస్తున్న బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆదివారం వెంకటాపురం లో గడపగడపకు తిరిగి ఓట్లు అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి వెంకటాపురం మాజీ సర్పంచ్ బొగ్గుల లక్ష్మీ మండల కాంగ్రెస్ నాయకులు మరియు క్రిమిష్టు అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి ,తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ మరియు కుంపటి రమేష్ కొరకుప్పల వెంకయ్య, ఆనందరావు తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు

(మొదటి పేజీ తరువాయి...)

కొనసాగించాలని ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ కోసం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని, పిల్లలు బట్టి పద్దతులలో చదవకుండా ఆ పదాన్ని ఆ శబ్దం ఎందుకు వస్తుందో ఫోనేటిక్స్ తో నేర్చుకోవాలని అన్నారు.పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయం లో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియ జేయాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు.మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం సరైన ఫలితాలు అందేలా చూడాలని అన్నారు.



ఉపాధ్యాయులు పిల్లల బోధన, రీడింగ్ సామర్థ్యం పెంపుపై అధికంగా దృష్టి సారించేలా చూడాలని అన్నారు.ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని,తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు.విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.పిల్లలకు ఫోనేటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, మీరు కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు యాప్ లో అప్ డేట్ చేయాలని,ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో పిల్లలకు రోజు రీడింగ్ చేసే అలవాటు వచ్చిందని,ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చాలా సంతృప్తిని కలిగించిందని అన్నారు.అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల నుంచి ఎప్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు ద్వారా వచ్చిన ఫలితాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్.రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, కాంప్లెక్స్ హెచ్ ఎంలు, ఆర్పిలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ

**కల్లూరు, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఖమ్మంపాటి జయ,జొన్నలగడ్డ కుమారి , పాటిబండ్ల కెజియ ఆధ్వర్యంలో కల్లూరు శాంతి నగర్ నుండి భారీగా కొవ్వొత్తుల ప్రదర్శన ,డప్పులు వాయిస్తూ జై అంబేద్కర్,జై భీం అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని కొవ్వొత్తుల వెలిగించి, డప్పులు వాయిస్తూ ర్యాలీ పాల్గొన్నారు. అనంతరం కల్లూరు జాతీయ రహదారి కోడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి భారీ గజ మాల వేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశానికి గర్వించ దగిన జ్ఞాని,భారత ప్రజలకోసం ఆయన పడిన కష్టం, కృషి అందరూ గుర్తుంచుకోవాలని భావి తరాలకు ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ ,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, భాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, పెద్ద బోయిన శ్రీనివాస రావు, దామల రాజు, ఎంగల పెంటయ్య, ఖమ్మంపాటి జయ, జొన్నలగడ్డ కుమారి,పాటిబండ్ల కేజియా,కంచపోగు లక్ష్మి, ఖమ్మంపాటీ సతీష్,దగ్గుపాటి రమాదేవి,నందిగాం రాజకుమార్ జాని, వేంగల , శంతినగర్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టాలు తెలుసుకుంటున్నా నాయకుడు నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టాలు తెలుసుకుంటున్నా నాయకుడు నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అన్ని డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసే నాయకులకు కార్యకర్తలకు కలుసుకుంటున్నా ఈరోజు 44 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు కాంగ్రెస్ పార్టీ సైనికుడు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ దీపక్ చౌదరి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు ఎండి ఫజల్ ఇంటికి వచ్చినారు.ఎండి ఫజల్ డి వెంకట్రావు నాయక్,ఎదురుగా వెళ్లి దీపక్ చౌదరి కాంగ్రెస్ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనారు. దీపక్ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తున్న ముఖ్యపాత్ర పోషించేది పోలింగ్ బూత్ ఏజెంట్ వారు డివిజన్లో పనిచేసే కార్యకర్తలుఅని నాయకులు,సేవలు మరువలేమని ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎటువంటి కష్టం రాకుండా వారాన్ని అని విధాలుగా సహాయ సహకారాలు నాకు స్వాగతం పలికిన ప్రతి వారికి ఒకవేళ అందుబాటులో లేనివాళ్లు మన కార్యకర్తలకు నాయకులకు అందరికీ నా సహాయ సహకారాలు ఎప్పటికి ఉంటదని ఈ సందర్భంగా దీపక్ చౌదరి గ



అన్నారు. ఆ విధంగా కార్యకర్తల ఉద్దేశం మాట్లాడారు ఐ ఎన్ యు సి కార్మిక నాయకుడు మోహన్ నాయుడు మాట్లాడుతూ పంచాయతీ ఎలక్షన్ అయిపోయిన తర్వాత మన నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ చౌదరి వారి ప్రమాణ స్వీకారం కి అన్ని డివిజన్లో కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొవాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి ఫజల్ వెంకట్రావు నాయక్ వారిద్దరూ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ఏ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చేయని విధంగా దీపక్ చౌదరి ప్రమాణ స్వీకారానికి తెలంగాణ రాష్ట్రంలో గొప్పగా చెప్పుకునే విధంగా ప్రమాణస్వీకారం ఆ విధంగా ఉంటుందని ఒక్క 20 సంవత్సరాలు గుర్తుంచుకో విధంగా చేస్తామని మాటిచ్చారు ఎండి ఫజల్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పోలింగ్ బూత్ ఏజెంట్ ఉడుతా ప్రియాంక న్యాయవాది దుర్గ గారు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు బాలాజీ నాయక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ ఫరీద, మాజీ కౌన్సిలర్ ఎండి మజీద్, షాదిఖానా,సభ్యులు ఎస్కే జహీర్ సిపిఐ పార్టీ డి శేఖర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ పీటర్ వెంకన్న మరియు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు వేసేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించే ఓటర్లకు,అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ సెంటర్/ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8న, రెండవ విడతలో పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 12న, మూడవ విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 15న ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం



**కారేపల్లి డిసెంబర్ 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయంలో మకర జ్యోతి పీఠం అయ్యప్ప స్వాముల కు శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సాయి బాలాజీ బ్రిక్స్ అధినేత వంశీకృష్ణ యాదవ్, పావని దంపతుల ఆధ్వర్యంలో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని గురుస్వాములు గొడుగు శ్రీనివాసరావు, కేశగాని బాలకృష్ణ, మేకల సతీష్, స్మైల్ ఇంటర్నెట్ అనిల్, సమ్మయ్య, బాలాజీ హోటల్ యజమాని కన్నె స్వామి మారబోయిన రామచంద్రయ్య స్వాముల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణలో ఉన్న స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం మహా ప్రసాదంగా భాగ్యంగా వర్ణించి అన్నప్రసాద దాతలకు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షం ఎల్లవేళలా ఉండాలని దీవించారు.

## ఆల్ట్రా రన్నర్స్ లో రవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** హైదరాబాద్ రన్నర్స్ సోసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా అల్ట్రా రన్నర్స్ కోసం నిర్వహించే 12 గంటలు సోలో రన్ లో భాగంగా నవంబర్ 29 నుండి 30 వరకు హైదరాబాద్ లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన రన్ లో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కె. సురేష్ బాబు పా ల్గొన్నారు. మొత్తం 400 మీటర్స్ ట్రాక్ పైన 254 రౌండ్స్ (101.6 కిలోమీటర్లు) రన్ పూర్తి చేసి 3వ స్థానంలో నిలిచారు.. ఈ నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కానిస్టేబుల్ ను అభినందించారు.

## ఏకగ్రీవంగా ఎర్రగుంట పంచాయతీ

**వేంసూర్** నవంబర్ 6 నామినేషన్ల సమయం ముగింపు నాటికి మండలంలో నామినేషన్లు 26 గ్రామాలు 118 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు515 వార్డులకు నామినేషన్లు వేశారు.పల్లెవాడ గ్రామ పంచాయతీ పరిధిలో నాలుగు వార్డులుఎర్రగుంట గ్రామ పంచాయతీ 7వార్డులు ఏకగ్రీవంజయలక్ష్మిపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు వార్డులు ఏకగ్రీవం వైయస్ బంజార గ్రామ పంచాయతీ పరిధిలో నాలుగు వార్డులు ఏకగ్రీవం.

## డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామనే సైబర్ నేరగాళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దు : ఏసీపీ



**కల్లూరు డిసెంబర్ 06 ప్రజా జ్యోతి:** డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామనే సైబర్ నేరగాళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వైరా ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, ఓటిపిలను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డబ్బును బదిలీ చేయమని, నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఎటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు. వ్యక్తులు ఏదైనా సైబర్ మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**కారేపల్లి, డిసెంబర్ 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని అంబేద్కర్ సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం సింగరేణి గ్రామ, మండల శాఖల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ వివిధ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన సబండ వర్గాలకు రాజ్యాంగం ద్వారా ఫలాలను అందించిన మహనీయుడు తను రాసిన రాజ్యాంగం ద్వారా మన దేశ మే కాకుండా ఇతర దేశాలకు కూడా ఆదర్శం నిలిచింది అని అన్నారు. ప్రపంచ దేశాలు మన దేశ రాజ్యాంగం వైపు చూస్తున్నారు. అంతటి మహామూర్తికి నివాళులు అర్పించటం మనకు ఎంతో గర్వకారణంగా భావిస్తున్నామని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు సోమందల నాగరాజు, కార్యదర్శి ఆదర్ల రామారావు, జిలకర వెంకటాద్రి, కొమ్ము ఉపేందర్, తొగర శ్రీను, నందనూరి సురేష్, తడికమల్ల నరేష్, రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు, శంకరు రావు, మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు, పెద్దలు ఆదేర్ల అంజయ్య, చెవుల శ్రీనివాసరావు, పొక్కిలి యుగంధర్, సోమందుల రాములు, ఆదర్ల వీరస్వామి, చెవుల చందు, సంఘం నాగయ్య, తలారి అనిల్, ఆదర్ల నాగరాజు, మహిళా నాయకురాలు పప్పుల నిర్మల, తొగర లింగమ్మ, బొందల సుష్మ,నాయకులు మేదరి వీర ప్రతాప్, ఇమ్మడి తిరుపతిరావు, షేక్ గౌసుద్దీన్, బానోత్ రామ్మూర్తి నాయక్, భీముడునాయక్, తాజుద్దీన్, యాకూబ్ అలీ, పాత్రికేయ మిత్రులు తేల శ్రీనివాసరావు, పాలికా శ్రీనివాసరావు, నరేష్, నాగరాజు, దైద జగదీష్,చెవుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా బోధనకు కంప్యూటర్లను అందించిన పిఎస్ఆర్ ట్రస్ట్





**కల్లూరు డిసెంబర్ 06 ప్రజా జ్యోతి :** కల్లూరు మండల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, పౌర సంబంధాల మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామం నారాయణపురం లో ప్రాథమిక పాఠశాల అభివృద్ధిలో భాగంగా శనివారం పి ఎస్ ఆర్ ట్రస్ట్ అధినేత్రి పొంగులేటి మాధురి సొంతఊరు పాఠశాల కు విద్యార్థులకు విద్య సంవత్సరానికి సరిపడే అవసరమైన స్టడీ మెటీరియల్సు రెండు జతల యూనిఫామ్, షూస్, వాటర్ బాటిల్, పిల్లలకు రగ్గులు పంపిణీ పాఠశాలలో రెండు కంప్యూటర్లు విత్తరణ చేశారు ఈ సందర్భంగా కంప్యూటర్లను మండల విద్యాధికారి పి. నివేదిత ప్రారంభించారు. విద్యార్థులకు కంప్యూటర్ నేర్పించుటకు ఇన్స్ట్రక్టర్ను నియమించి పిల్లలకు కంప్యూటర్ బోధన శిక్షణ ఇప్పించుట పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగింది. టి ఎస్ ఆర్ ట్రస్ట్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నాగమణి పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## సాటి మనిషి పట్ల సఖ్యత తో జీవించడమే దేవుని యెడల నిజమైన భక్తి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జమాఅతె ఇస్లామీ హింద్ సౌత్ శాఖ ఆధ్వర్యంలో గొల్లగూడెం మస్జిద్ సెంటర్ నందు పొరుగు వారి హక్కులు అనే అంశంపై నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రుద్రంపుర్ జమాఅతె ఇస్లామీ హింద్ సభ్యులు అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ ఆదర్శ సమాజం కోసం, శాంతియుత సత్ సమాజం కోసం మంచి పొరుగు వారిగా జీవించాలని ఇస్లాం బోధిస్తుంది పొరుగు వారు పస్తులు ఉండగా మీరు మాత్రం కడుపు నిండా తిని నిదుర పోతే మీరు విశ్వాసులే కాదు అంటే పొరుగు వారు బాధల్లో ఉండగా మీరు మాత్రం మీ భార్య పిల్లల తో హాయిగా తింటూ ఆనందాల్లో తెలి ఆడితే మీరు దైవాన్ని విశ్వాసించే వారు కానేకాదు అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అలాగే మీ పనుల వల్ల మీ పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలిగిన మీరు విశ్వాసులు కాదు అని అన్నారని దైవాన్ని నమ్మేవారు పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూసుకోవాలి అని అన్నారు. అలాగే బజార్ లో ముఖ్యంగా పార్కింగ్ విషాయాల్లో , ఏదైనా శుభకార్యాలు జరుపుకునే సందర్భంగా లో కూడా పక్కవారికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి అని కోరారు. చిన్న చిన్న విషయాలకు పట్టింపులకు పోకుండా ఒకరినొకరు క్షమించే మనస్తత్వం కలిగి ఉన్నప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి అందరికీ సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడే అని దైవం చే ప్రేమించబడాలి అంటే కులమతాలకు అతీతంగా అందరితో మంచితనం తో మసలుకోవాలి అని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా మాట్లాడుతూ జీవితం శాశ్వతం కాదని శాశ్వతమైన జీవితం మరణానంతరం జీవితం అని ఆ జీవితానికి ఈ జీవితం ఒక పరీక్ష అని అన్నారు.దేవుని న్యాయస్థానం లో మొట్టమొదట ప్రవేశ పెట్టబడే సాక్ష్మిపొరుగు వారని వారితో మనం వ్యవహరించే తీరే మన స్వర్గ నరకాలను నిర్ణయం జరుగుతుంది అని అన్నారు. చివరిగా జమాఅతె ఇస్లామీ హింద్ సభ్యులు అమెర్ మరూఫ్ మాట్లాడుతూ ఇరుగు పొరుగు వారితో మానవతా సంబంధాలు పటిష్టమైతేనే సామాజిక ఐక్యత వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామీ హింద్ సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ ,నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్ , హాఫీజ్ అజీముద్దిన్ , మౌలానా ఇంతియాజ్, అబ్దుల్ రహీం ,ఇమ్రాన్, ముజీబ్ , మదర్ , ఫయాజ్, పురుషులు, స్త్రీలు అదిక సంకేలో పాల్గొన్నారు.

